PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 37 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 03 ఫిబ్రవరి 2026

## జర్నలిస్టుల ఆపద బాంధవ్యుడు యలమందల జగదీష్



3లో

## దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక అర్యవైశ్యులు



3లో

## మోదీ నాకు గొప్ప స్నేహితుడు..
## భారత్‌పై ప్రతీకార టారీఫ్‌లు తగ్గిస్తున్నా..!



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దూకుడు తగ్గించి భారత్ పట్ల స్నేహహస్తం చాటుతున్నారు. ఈమధ్యే యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం కుదరడంతో కంగుతిన్న ట్రంప్.. వెనక్కి తగ్గారు. సోమవారం ప్రధాని నరేంద్ర మిగతా2లో...

## భారత్ సరిహద్దుల్లోకి
# చైనా చొరబాట్లు

**ఆర్మీ మాజీ చీఫ్ నరవణెళి పుస్తకంలో వెల్లడి**

**సభలో మాట్ అలాడకుండా అడ్డుకున్నారు: రాహుల్**



2లో

## బుల్లెట్ ట్రైన్ హబ్‌గా
# హైదరాబాద్

**బుల్లెట్ ట్రైన్ల కేటాయిపులపై మంత్రి అశ్విని వైష్ణవ్**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బుల్లెట్ ట్రైన్‌కు హైదరాబాద్ మహా నగరం హబ్‌గా మారుతుందని రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన రైల్వే ప్రాజెక్టులతోపాటు నిధుల కేటాయింపులనువివరించారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు రూ.5,454 కోట్ల నిధులు మిగతా2లో...

## అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి
# వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా...?

**వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా...?**

**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్**

**రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని మిగతా2లో...



## తిరుమల లడ్డూపై
# ఎందుకు మాట్లాడరు

**- వైకాపా ట్రాప్‌లో పడకండి**

**- పార్టీ శ్రేణులకు జనసేనాని హితవు**

**మంగళగిరి,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశం వేదికగా పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ నేతలపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ వ్యవహారం గురించి వైసీపీ చేస్తున్న విమర్శల ధాటిని తిప్పికొట్టడంలో నేతలు విఫలమవుతున్నారని ఆయన అన్నారు. మంగళగిరిలోని పార్టీ మిగతా2లో...

## కులం కాదు..
# గుణం చూసి ఓటేయండి

**- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి మిగతా2లో...

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

**బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు**

**ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు – మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా మిగతా2లో...

## సర్పంచ్ ఎన్నిక కోసం....
# కన్నకూతురు బలి

**ముగ్గురు సంతానం నిబంధనతో ఒకరిని చంపేసిన తండ్రి**

**బాలిక హత్యను ఛేదించిన నిజామాబాద్ పోలీసులు**



2లో

# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

**● చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు**

**● ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా..?**

**● కెసిఆర్ విచారణ తరవాత ఘటనపై హరీష్ రావు అభ్యంతరం**



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయాంచాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వా మ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించ కూడదన్నది స్థిరమైన న్యాయసూత్ర మని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నొసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు
# బయటపడాల్సిందే...

**- దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది**

**- ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు**

**- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ**



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మిగతా2లో...

# మేడారం జాతర విజయవంతం

**ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక:మంత్రి సీతక్క వెల్లడి**



**ములుగు,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మేడారం సమక్క – సారక్క అమ్మవార్ల మహాజాతర విజయ వంతం అయిందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పుకొచ్చారు. సమ్మక్క – సారలమ్మ అమ్మవార్లతో తమకు భావోద్వేగ బంధం ఉందని మంత్రి సీతక్క మిగతా2లో...

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్పు.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు. హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ ఎన్నిక కోసం... కన్నకూతురు బలి

### ముగ్గురు సంతానం నిబంధనతో ఒకరిని చంపేసిన తండ్రి

### బాలిక హత్యను ఛేదించిన నిజామాబాద్ పోలీసులు

**నిజామాబాద్,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పంచాయితీ ఎన్నికల కోసం ఓ తండ్రి కన్నకూతురునే బలితీసుకున్నాడు.కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్న తండ్రి తన స్వార్థం కోసం అభం శుభం తెలియని ఆరేళ్ల కూతురిని హత్య చేసిన సంఘటన కలకలం రేపుతోంది. ఈ సంఘటన నిజామాబాద్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా కేరూర్‌కు చెందిన పాండురంగ, త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకుంటు న్నాడు. అయితే, ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హత ఉందని పాండురంగ దారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. తన ఆరేళ్ల పెద్ద కూతురు ప్రాచీని బైక్‌పై తీసుకొచ్చి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఎఆర్‌పి శివారులో కాలువలో పడేసి చంపేశాడు. కెనాల్‌లో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పాప మృతదేహాన్ని బయటకు తీసి.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో కన్న తండ్రే హంతకుడని తేలింది. పాండురంగ్‌తో పాటు అతనికి సహకరించిన గణెళిష్ షిండేను అరెస్ట్ చేశారు. బాలికను తీసుకువచ్చేందుకు ఉపయోగించిన బైక్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ కేసులో మృతురాలు తండ్రి పాండురంగతో పాటు కేరూరు సర్పంచ్ గణెళిష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.



# తిరుమల లడ్డూపై ఎందుకు మాట్లాడరు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో పవన్ కళ్యాణ్.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, పీఏసీ సభ్యుల తీరుపై ఘాటుగా స్పందించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా ఒక్కరూ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అన్నింటికీ నేనే సమాధానం చెప్పాలా అన్నారు. అలాంటప్పుడు మీరు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఎందుకు ఉన్నట్టు అని పవన్ ప్రశ్నించారు.వైసీపీ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగుతారని, అప్రమత్తంగా ఉండి వారి కుతంత్రాలను తిప్పికొట్టాలని సూచించారు. నేతల వ్యక్తిగత వ్యవహారాల వల్ల పార్టీకి నష్టం కలగకూడదని, సిద్ధాంత పరంగా, స్జబెక్ట్ పరంగా మాత్రమే మాట్లాడాలని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ భవిష్యత్ కార్యాచరణను వివరించారు. తిరుమల లడ్డూ అపవిత్రత, కేంద్ర బ్జడెట్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేశామని వెల్లడించారు. జగన్ హయాంలో శ్రీవారి సొమ్ము రూ. 233 కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు.

మార్చి 14 నపార్టీ ఆవిర్భావ దినోత్సవం లోపు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. 32 మందితో క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు, అలాగే పొలిటికల్ కమిటీని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నేత, ఎమ్మెల్యేఅరవ వివాదంపై చర్చించామని, కమిటీ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సిట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

# కెసిఆర్‌కు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలు

- కార్యకర్తలకు కెటిఆర్ కృతజ్ఞతలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలువడాన్ని నిరసిస్తూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. గ్రామగ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు తమ అధినేతకు మద్దతుగా కదం తొక్కారు. కార్యకర్తలు ఎక్కడికక్కడ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామగ్రామాన గర్జించిన కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు. 'నిన్న ఉదయం నుంచే గ్రామగ్రామాన గర్జించిన మా కార్యకర్తలకు, సోషల్ మీడియాలో మద్దతుగా నిలిచిన వారియర్‌లకు, ప్రతి పట్టణంలో కదంతొక్కి మోటార్ సైకిల్ ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలతో హోరెత్తించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా గొప్పగా పోరాడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.

# మోదీ నాకు గొప్ప స్నేహితుడు.. భారత్‌పై ప్రతీకార టారీఫ్‌లు తగ్గిస్తున్నా..!

(మొదటి పేజీ తరువాయి)

మోడీతో మాట్లాడినట్లు పేర్కొన్న అమెరికా అధినేత మోడీ తనకు గొప్ప స్నేహితుడని అన్నారు. అంతేకాదు ఇండియాపై ప్రతీకార టారీఫ్‌లను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నాని వెల్లడించారు. గత కొన్నిరోజులుగా భారత్‌పై పగబట్టినట్లు ప్రవర్తించిన డొనాల్డ్ ట్రంప్ దారికొచ్చారు. అమెరికాను కాదని రష్యా, యూరోపియన్ యూనియన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక కార్యకలాపాలపై దృష్టి సారించిన ఇండియాను వదులుకోవద్దని భావించిన ఆయన మనసు మార్చుకున్నారు.

# భారత్ సరిహద్దుల్లోకి చైనా చొరబాట్లు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :**భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనే మాటలు తాను చెప్పినవి కావని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణెళి తన పుస్తకంలో రాసినవేనని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. వాస్తవాలు బయటకు రాకూడనే ఉద్దేశంతోనే ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలు చెబుతాననే భయంతోనే లోక్‌సభలో తన ప్రసంగం మొదట్లోనే అడ్డుకున్నారని చెప్పారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఆర్మీ చీఫ్ పుస్తకం బయటకు వస్తే మన సైన్యాన్ని ప్రభుత్వ నేతలు ఎలా నిరాశపరుస్తున్నరనేది ప్రజలు తెలుసుకుంటారని చెప్పారు.మాజీ ఆర్మీ చీప్ తన దృష్టికోణాన్ని ఎందుకు చెప్పుకూడదు? ఆయన ఏమి చెప్పి ఉంటారని ప్రభుత్వం భయపడుతోంది? అని రాహుల్ ప్రశ్నించారు. 'ప్రధాన మంత్రి గురించి, రాజ్‌నాథ్ సింగ్ గురించి పుస్తకంలో స్పష్టంగా రాశారని నేను చెప్పదలచుకున్నాను. ఒక ఆర్టికల్‌లో కూడా ఈ విషయం వచ్చింది. నేను ఆ ఆర్టికల్‌ను ప్రస్తావించాను. దాంతో నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారు. అసలు విషయాలు బయటకు వస్తాయనే భయమే అందుకు కారణం. మాజీ ఆర్మీ చీఫ్ తన పుస్తకంలో ఏమి రాశారో, ఆయనకు రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఏ ఆదేశాలు ఇచ్చారో, వారి మధ్య జరిగిన సంభాషణలు ఏమిటో సభలో చెప్పాలనుకున్నాను. కానీ రెండు,మూడు లైన్లు మాట్లాడగానే నన్ను ప్రసంగించకుండా అడ్డుకున్నారు' అని రాహుల్ తెలిపారు.

# బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించామని తెలిపారు. అలాగే మూడు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు ఇచ్చామని చెప్పారు. అవి.. హైదరాబాద్ - బెంగళూరు (రెండున్నర గంటల ప్రయాణం..) , హైదరాబాద్ - చెన్నై (2:55 గంటల ప్రయాణం..), హైదరాబాద్ - పుణె (1:45 గంటల ప్రయాణం..) అంటూ సోదాహరణగా వివరించారు. కేంద్ర బ్జడెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం పార్లమెంట్‌కు సమర్పించారు. ఈ బడ్జెట్‌లో కేటాయింపును ఆయన వివరించారు. బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లు అన్నీ ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మిస్తామన్నారు. అందుకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇది సౌత్ ఇండియా డైమండ్ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్ట్ అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కంటే అధికంగా తెలంగాణ రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయించామని ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. అయినా 2026-27 బడ్జెట్‌లో కేంద్రం మొండి చేయి చూపిందంటూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని పలువురు అగ్రనేతలు ఆరోపిస్తున్నారు. అలాంటి వేళ రైల్వే శాఖ ద్వారా తెలంగాణకు జరిగిన బ్జడెట్ కేటాయింపులను ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోదాహరణగా వివరించారు.

# మేడారం జాతర విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించారు. అందుకే అన్ని జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. జాతరకు వెళ్తే ఏదో జరుగుతుందని ఓ వర్గం ప్రచారం చేసిందని తెలిపారు. జాతరను తక్కువచేసి చూపాలన్న కుటిల ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ జాతరకు జనం తండోపతండాలుగా తరలివచ్చారని చెప్పుకొచ్చారు. మహాజాతర అనంతరం తాను పారిపోయినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేశారని ్÷ర్ అయ్యారు. తాను పారిపోయేరకం కాదని.. ప్రజల కోసం పంతం నెగ్గించుకునే వ్యక్తినని స్పష్టం చేశారామె. ఆదివాసీల అస్తిత్వం కోసం పరితపించే బిడ్డనని చెప్పారు.

# అడ్డంగా సంపాదించి..అధికార దుర్వినియోగం చేసి వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా...?

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

# కులం కాదు..గుణం చూసి ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి)

తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేందప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

# ఏటూరు నాగారంలో గుడుంబామత్తు పదార్థాల ముప్పు..!

## 1820 ఏళ్ల యువత బానిసలు.. రోడ్లపై ప్రమాదాలు.. ఇంట్లో గొడవలు.. భవిష్యత్తు చీకటి!

**ములుగు జిల్లా,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏటూరు నాగారం మండలంములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో యువత గుడుంబా, మద్యం, మత్తు పదార్థాలకు బానిసవుతున్న ఘటనలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. కనీసం 18 నుంచి 20 సంవత్సరాల వయసున్న యువకులు కూడా మద్యం మత్తుకు బానిసలై, తమ భవిష్యత్తును తాము నాశనం చేసుకుంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ పరిస్థితి ఇంత తీవ్రమైందంటేడ తాగి రోడ్లపై వాహనాలు నడపడం, యాక్సిడెంట్లు కావడం, చేతులుకాళ్లు విరగడం, కొన్నిసార్లు ప్రాణాలు పోవడం వంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు.మద్యం మత్తులో ఇంటికి వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులతో గొడవలు, చిన్నచిన్న కారణాలకే ఆవేశంతో ప్రవర్తించడం, తల్లిదండ్రుల మాట వినకుండా తిరగబడడం వంటి పరిణామాలు పెరుగుతున్నాయి.బెల్ట్ షాపుల మాయ.. 7ఐ24 అమ్మకాలు.. యువత బాట తప్పుతోంది!ప్రస్తుతం ఏటూరు నాగారం మండలంలో 16 వార్డులు ఉన్నాయి. అయితే స్థానికుల అంచనా ప్రకారం ఏటూరు నాగారంలో 4 వైన్ షాపులు ఉన్నప్పటికీ16 వార్డుల పరిధిలో సుమారు 400 బెల్ట్ షాపులు నడుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇది కేవలం సంఖ్యల సమస్య కాదుడ ఇది యువత జీవితాల్ని తలకిందులు చేస్తున్న సామాజిక విషాదంగా మారిందని స్థానికులు అంటున్నారు.మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటేడ బ్రాండ్ షాపుల్లో దొరకని మద్యం కూడా బెల్ట్ షాపుల్లో సులభంగా దొరుకుతోందని, అంతేకాకుండా టైం అనే నియమమే లేకుండా 7ఐ24 అమ్మకాలు కొనసాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎక్కడ చూసినా యువకులు గుంపులు గుంపులుగా బెల్ట్ షాపుల దగ్గరే నిలబడి తాగుతూ కనిపిస్తున్నారని, దీంతో రోడ్లపై నడిచే మహిళలు, పిల్లలు, వృద్ధులు కూడా అసౌకర్యానికి గురవుతున్నారని చెబుతున్నారు.చదువు మానేసి బండి ఎక్కుతున్నారు.. కూలీ పనులకు దిగుతున్నారుచదువుకుని పైకి ఎదగాల్సిన వయసులోడ యువత మద్యం బానిసత్వం వల్ల చదువు మధ్యలోనే ఆపేస్తున్నారు.కొంతమంది యువకులుబండి ఎక్కడం (అటు ఇటు తిరగడం)ఇటుక పనికి వెళ్లడంషిఫ్ట్ పనులుఇతర కూలీ పనులువంటి వాటిలోకి వెళ్లిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు.ఇలా యువత ఒకసారి తప్పు దారిలోకి



వెళ్లాక తిరిగి సరిదిద్దడం కష్టమవుతుందని, కుటుంబాలు ఆర్థికంగామానసికంగా చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తమవుతోంది. అధికారుల కఠిన చర్యలు అవసరం.. ప్రజల డిమాండ్ఈ పరిస్థితిపై అధికారులు వెంటనే స్పందించిబెల్ట్ షాపులపై కఠిన చర్యలుఅక్రమ మద్యం సరఫరా మూలాలను గుర్తించడంమత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘాయువతకు కౌన్సెలింగ్, అవగాహన కార్యక్రమాలురాత్రివేళ పోలీస్ పెట్రోలింగ్ పెంపుచేయాలని స్థానికులు కోరుతున్నారు.యువతను కాపాడకపోతే రాబోయే రోజుల్లో ఏటూరు నాగారం మండలంలో నేరాలు, ప్రమాదాలు, కుటుంబ కలహాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

---

# దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక ఆర్య వైశ్యులు: రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**హైదరాబాద్ ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దేశ ఆర్థిక వ్యవస్థకు ఆర్యవైశ్యులు వెన్నుముకగా నిలుస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అఖిల భారత ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరం( ఎ ఐ ఎ వి ఐ ఎఫ్ ) రజతోత్సవ వేడుకలను ఆదివారం రాత్రి నానక్ రామ్ గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లోని ప్రధాన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు.ఎ ఐ ఎ వి ఐ ఎఫ్ అధ్యక్షులు రాంబాబు పబ్బిశెట్టి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బత్తుల, సంయుక్త కార్యదర్శి కాశి విశ్వనాథం చింత, ట్రెజరర్ విజయ ప్రసాద్ గుంపల్లి, కన్వీనర్ మంచి రాజశేఖర్, మీడియా చైర్మన్ ఎర్రం బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. తోలుత జ్యోతి ప్రజ్వలన, వాసవి మాత పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ దేశానికి స్వతంత్రం రాక ముందు నుంచి నేటి వరకు ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మేమున్నామని ఆర్యవైశ్యులు అండగా నిలబడుతున్నారని అన్నారు. 2008–09 ప్రపంచ స్థాయిలో ద్రవ్యోల్బణం ఏర్పడినపుడు కేవలం భారతదేశం మాత్రమే పటిష్టంగా ఉందని, అందుకు 0 కారణం ఆర్యవైశ్యులు అని మంత్రి కొనియాడారు.ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్యవైశ్యులు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) ను వినియోగాన్ని ఉపయోగించుకుని వ్యాపార, వాణిజ్య రంగాలలో మరింత ముందుకు కొనసాగాలని శ్రీదర్ బాబు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, ఎ ఎం ఎల్ బొగ్గారాపు దయానంద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన 50 స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

---

# హంద్రీనీవా జలాల ద్వారా నిండనున్న పుంగనూరు పుంగమ్మ చెరువు... హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు







**అన్నమయ్య జిల్లా: పుంగనూరు ఫిబ్రవరి 2 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు పట్టణంలోని పుంగమ్మ చెరువుకు హంద్రీనీవా జలాలు పూర్తిస్థాయిలో చేరుతున్నాయి. ఇప్పటివరకు 75% నీరు హంద్రీనీవా ద్వారా చెరువుకు వచ్చి చేరిందని పుంగమ్మ చెరువు కమిటీ చైర్మన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కోనేరు వద్ద మరవ వెళ్లే ప్రాంతంలో మీరు వృధా కాకుండా బండలతో నిలిపి అడ్డుకోట వేసామని తెలిపారు. తద్వారా ఎగువ ప్రాంతానికి నీరు చేరుకొని చెరువు పూర్తిగా నిండుతుందని వారు తెలిపారు. అనంతరం మరవ ద్వారా జలాలను విడుదల చేయనున్నట్లు రైతులు తెలిపారు. జలాల విడుదలకు ముందు చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పుంగనూరు పుంగమ్మ చెరువుకు హంద్రీనీవా జలాలు విడుదల కావడం ఎంతో హర్షణీయమని రైతులు పేర్కొన్నారు. ఈ జలాల ద్వారా పుంగనూరు ప్రాంతంలో వ్యవసాయానికి ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. పుంగనూరు రైతులు తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చెరువు కమిటీ చైర్మన్ మొదలియార్ రెడ్డి, పగడాల సందీప్, పగడాల పృథ్వీధర్, వెంకి, మహేంద్ర రాజు, మురళి రాజు, సుబ్రి, రెడ్డప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

---

# 15న శ్రీ మహా శివరాత్రి జాగారణ

- జాగారణ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద గుప్తా





**హైదరాబాద్,ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ మహా శివరాత్రి జాగారణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన రహీంపుర ప్లే గ్రౌండ్స్ లో శ్రీ మహా శివరాత్రి జాగారణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద్ గుప్త తెలిపారు. గత 15 సంవత్సరాలుగా జాగారణ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహా శివరాత్రి జాగారణ ఆహ్వాన పత్రికను సోమవారం శ్రీ శంకర్ హనుమాన్ జీ దేవాలయలయంలో మంగళహాట్ డివిజన్ కార్పొరేటర్ శశికళ కృష్ణ పరమేశ్వరి సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశికళ కృష్ణ మాట్లాడుతూ మాడిశెట్టి సదానందం గుప్తా 15 సంవత్సరాలుగా జాగారణ వేడుకలు విజయవంతంగా నిర్వహిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్, జాగారణ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా, ప్రధానకార్యదర్శి ఎస్. రాజన్ కుమార్, పి.రంజిత్ కుమార్, డి.రాజేందర్ సింగ్, డి.శైలేందర్ సింగ్, గోపాల్ సింగ్, యాద శ్రీనివాస్ గుప్తా, జి.గోపాల్ సింగ్, ప్రదీప్ కుమార్, సురేందర్సింగ్, భాగ్య సింగ్, నవీన్ కుమార్, పాండు, సందీప్ గుప్తా, నితిన్ రాజ్, గోవింద్ గుప్తా, మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

---

# జర్నలిస్టుల ఆపద బాంధవ్యుడు యలమందల జగదీష్

## - ఆసుపత్రిలో అనారోగ్యంతో ఉన్న సీనియర్ జర్నలిస్ట్ ఈశ్వరికి రూ.5 వేలు తక్షణ సహాయం





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం నగరంలోని ప్రశాంతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టిజేఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ తక్షణ సహాయంగా రూ. 5 వేల రూపాయలను అందజేశారు. సోమవారం టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, 99టివి జిల్లా బ్యూరో ఇంచార్జి చిత్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, టి న్యూస్ జిల్లా బ్యూరో ఇంచార్జి వెన్నెబోయిన సాంబశివరావు ఆధ్వర్యంలో యూనియన్ జర్నలిస్టుల బృందం వంగూరి ఈశ్వరిని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా నాయకులు ఈశ్వరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈశ్వరికి అందుతున్న వైద్య సేవల గురించి అక్కడి వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని, అదేవిధంగా ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి హాస్పిటల్ వైద్యులు బసవయ్య చౌదరి, హాస్పిటల్ ఇన్చార్జి మధు, టీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కరీష అశోక్, నాయకులు సాయి కార్తీక్, కళ్యాణ్, జిల్లా నాయకులు కె.వి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పొన్నెబోయిన పానకాలరావు, రేపాక యాదగిరి, సహాయ కార్యదర్శి వుల్లోజు రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శిలు నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, శేఖర్, పి. సతీష్ కుమార్, ఎస్.పి రావు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలి. హిందూ జాగరణ కమిటీ సభ్యులు విన్నపం




**అన్నమయ్య జిల్లా :పుంగనూరు ఫిబ్రవరి 2 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని హిందూ జాగరణ కమిటీ సభ్యులు జనసేన పార్టీ ఇన్చార్జ్ చిన్న రాయల్ కు అర్జీ సమర్పించారు దాదాపు లక్షకు పైగా జనాభా కలిగిన పుంగనూరులో బ్లడ్ బ్యాంకు లేకపోవడంతో మదనపల్లి పలమనేరు తిరుపతికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, అత్యవసర పరిస్థితుల్లో బ్లడ్ బ్యాంక్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని హిందూ జాగరణ సమితి సభ్యులు పరమేష్ అన్నారు. అనంతరం జనసేన నియోజకవర్గ ఇన్చార్జి చిన్నా రాయల్ మాట్లాడుతూ హిందూ జాగరణ కమిటీ సభ్యులు ఇచ్చిన అర్జీని జిల్లా కలెక్టర్ దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# చదువుకో తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర జనవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' అను పోస్టర్‌ను కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ 10వ తరగతి" కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్



వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ గంగాధర బ్రాంచ్ మేనేజర్ వేములవాడ అజయ్, పోరండ్ల భూపతి,రాకేష్,నరేష్,నిఖిల్ రాజు,సతీష్, మంత్రి మహేందర్, గోపాలరావు పేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండిసత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,జాడి ఆంజనేయులు,మారుతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వారికి గుణపాఠం తప్పదు

- కూటమి నాయకుల నిరసన



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయం వద్ద కూటమి నాయకులు కల్తీ నెయ్యి వ్యవహారంపై నిరసన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పాలు లేకుండానే కెమికల్ వాడి కల్తీ నెయ్యి తయారు చేసి స్వామివారి కైంకర్యాలకు, లడ్డు తయారీలకు వాడారని తద్వారా భక్తుల మనోభావాలు దెబ్బతీసాయని వారు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అరాచకాలతోనే వైసిపి పార్టీ పరాజయ పాలయిందని, రానున్న రోజుల్లో వైసీపీ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలతో సమాజం తిరోగతి



**అన్నమయ్య జిల్లా: పుంగనూరు ఫిబ్రవరి 2 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మూడ నమ్మకాలతో సమాజం తిరోగతి పాలవుతుందని పలువురు వక్తలు అన్నారు. సోమవారం పొగునూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం కాగతి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాల నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలు మంత్ర తంత్రాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల పాఠశాలకు చెందిన ఓ బాలుడు క్షుద్ర పూజల వల్ల మరణించాడని విద్యార్థులు పాఠశాలకు గైహరాజరయ్యారు. ఈ నేపథ్యంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ మంత్ర తంత్రాలు, దెయ్యాలు వంటి వాటిని నమ్మరాదన్నారు. విద్య ఒక్కటే జీవన ప్రమాణంగా కొనసాగాలన్నారు. మూడ నమ్మకాలు వల్ల విద్యార్థులు విద్యకు దూరంగా ఉండరాదని, అలా చేస్తే అన్ని రంగాల్లోనూ వెనుకబడతారన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు ధైర్యాన్ని నూరిపోయాలని, అలా కాకుండా మంత్రాలు తంత్రాలు అంటూ మూఢవిశ్వాసాలు పెట్టరాదని, ఈ మేరకు మ్యాజిక్ ద్వారా పలు సన్నివేశాలను అంశాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులకు వివరించారు అనంతరం అందరూ విద్య కోసం పాఠశాలకు రావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు హరినాథ్ శర్మ యుగంధర్ గిరిధర్ మూర్తి ఎస్ కే యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటరెడ్డి ఎంపీడీవో లీలా మాధవి ఎస్సై నాగేశ్వరరావు ప్రకృతి వనం ప్రసాద్ ఎంఈఓ కేశవరెడ్డి ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పోలింగ్ సిబ్బందికి శిక్షణ



**కల్లూరు, ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ సెకండరీ ఎలక్షన్ల భాగంగా పోలింగ్ స్టాఫ్(పిఓ)ల శిక్షణ గవర్నమెంట్ హై స్కూల్‌లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొని, ఎన్నికల ప్రక్రియలో జాగ్రత్తలు, బాధ్యతలు, సూచనలు, సలహాలు అందించారు. ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్ద జరిగే పనులు, ఓటర్లకు సహాయం, రికార్డుల ఖచ్చితత్వం వంటి అంశాలపై సబ్ కలెక్టర్ వివరంగా చర్చించారు. మాస్టర్ ట్రైనీ (టి ఓ టి)ల ద్వారా 41 మంది పి ఓ లకు శిక్షణ అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం. రామదుర్గారెడ్డి, ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ చలపతిరావు, ఎమ్మార్వో పులి సాంబశివుడు, మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత, మాస్టర్ ట్రైనిస్ మురళి మోహన్, చెన్నకేశవ రెడ్డి, సత్యం, ఎన్నికల స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిబిడ్డ కలిసి వైద్య శిబిరానికి జెడ్ పిహెచ్ఎస్ ఓద్యారం ఆదర్శ కార్యక్రమం





**గంగాధర ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లో ఈరోజు వైద్య శిబిరం ప్రేరణాత్మక నివేదిక జిల్లా పరిషత్ పాఠశాలవిద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓద్యారం నందు వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ఓపి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన వారికి ల్యాబ్ పరీక్షలు కూడా చేపట్టారు. పోషకాహార లోపం (మలన్యూట్రిషన్) ఉన్న విద్యార్థులను గుర్తించి తగిన వైద్య చికిత్స అందించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడేలా సమగ్ర డైట్ ప్లాన్ను వివరించారు.ప్రత్యేకంగా, అమ్మాయిలు తమ తల్లులతో కలిసి వైద్యులను కలసి, తమ ఆరోగ్య సమస్యలను ధైర్యంగా, స్వేచ్ఛగా వివరించడం ఈ శిబిరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లులు కూడా తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకు చూపించి, అవసరమైన వైద్య సహాయం పొందారు.అత్యవసర చికిత్స అవసరమైన విద్యార్థులను జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఈ విధంగా, శిబిరం విద్యార్థులు మరియు తల్లిదండ్రులలో ఆరోగ్యంపై అవగాహనను పెంచుతూ, నమ్మకాన్ని కలిగించే విధంగా నిర్వహించబడింది.వైద్య శిబిరం అనంతరం,విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని,అమ్మాయిలకు మరియు అబ్బాయిలకు వేర్వేరుగా వైద్యుల కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కౌన్సెలింగ్‌లో విద్యార్థుల ఆరోగ్యానికి అవసరమైన ముఖ్య సూచనలు,శుభ్రమైన జీవనశైలి,పోషకాహారం తీసుకునే విధానం,మరియు ఉత్తమ అలవాట్లు (బెస్ట్ హ్యాబిట్స్) గురించి వైద్యులు సవివరంగా వివరించారుఈ వైద్య శిబిరంరాజగోపాల్ పర్యవేక్షణలో,. శ్వేత మెడికల్ ఆఫీసర్,డా. శిరీష,డా. సుమన్‌మరియు వారి వైద్య సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించగా, మండల విద్యాధికారి ఎంఈఓ ఎనుగు ప్రభాకర్ రావు శిబిరానికి హాజరై కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో మాట్లాడి, వైద్య శిబిరాల ప్రాముఖ్యతను వివరించారు.

## చొప్పదండి గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించినారు



**చొప్పదండి ఫిబ్రవరి 2(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి గుమ్లాపూర్ లోజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మరియు పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, డిపిఓ హెచ్ఎం స్వామిలతో కలిసి చొప్పదండి మరియు గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారుఈ సందర్శనలో హాజరు రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టరు,ఎన్ సి డి రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్ ,పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డుల నమోదును పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోజున హెల్త్ చెకప్ కోసం వచ్చిన గర్భవతులను వారి యొక్క ఎం సి పి కార్డులను పరిశీలించి వారి ఆరోగ్యం మరియు వారికి అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారుచికిత్స కోసం వచ్చిన అవుట్ పేషంట్లను పలకరిస్తూ వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడు తూ పీహెచ్సీ డెలివరీ లను ఇంప్రూవ్ చేయాలన్నారు, గర్భవతుల చెకప్స్ ,అభా కార్డుల క్రియేషన్ సంఖ్యను పెంచాలన్నారు 13+ వయస్సు గల వారందరికీ ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ చేసిన అందరిని రీస్క్రీనింగ్ చేస్తూ ఫాలోఅప్ చేయాలన్నారు.ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన ప్రోటోకాల్ చార్టులను పరిశీలించారు. పిఓ ఎం హెచ్ ఎన్ డా.సన జవేరియా , డిపిఓ ఎన్ హెచ్ ఎం స్వామి, చొప్పదండి, గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డా. శ్రీ కీర్తన, డాక్టర్ అరుణ మరియు సంబంధిత వైద్య సిబ్బంది ఉన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సీపీ సమీక్ష: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి సభా ప్రాంగణ పరిశీలన





**గంగాధర ఫిబ్రవరి 2(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండిలో ఈ నెల 5వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా పర్యటనను పురస్కరించుకుని ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం నాడు చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లా పూర్ సభా ప్రాంగణం, హెలిపాడ్ మరియు పార్కింగ్ స్థలాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పోలీస్ కమిషనర్ (సీపీ) క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్య అంశాలు: బారికేడ్ల ఏర్పాటు: సభా ప్రాంగణ మ్యాప్ ఆధారంగా భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, బారికేడ్ల నిర్మాణ శైలిని సీపీ పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బారికేడ్ విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ నిఘా: సభా ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు మరియు భౌగోళిక పరిస్థితులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వివరించారు. ట్రాఫిక్ & పార్కింగ్: సభకు వచ్చే వాహనాల కోసం కేటాయించిన పార్కింగ్ స్థలాలను పరిశీలించి, ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. భద్రత: ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సీపీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలి: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...





**కరీంనగర్,ఫిబ్రవరి02(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా సంక్షేమం లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. సోమవారం కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి తరపున ఆయన ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి పలకరించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ఏమిటో చేసి చూపించిందన్నారు.అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోపు మల్లారెడ్డి గురించి తెలియని వారు ఈ డివిజన్ లో ఉండరని, మల్లారెడ్డిని గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మాజీ డివిజన్ కార్పొరేటర్ సల్ల రవీందర్ తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో పారదర్శకతే లక్ష్యం

**• పకడ్బందీ ఏర్పాట్లతో ఎన్నికలు నిర్వహించాలి : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



**ఖమ్మం,ప్రతినిధి ఫిబ్రవరి 02(పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓటు హక్కు వినియోగం తదితర కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిస్థాయిలో అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే పూర్తి సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.

# రబీ ధాన్య సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**యూరియా పంపిణీపై నిరంతర పర్యవేక్షణ**

**జిల్లా అధికారులతో సమగ్ర సమీక్ష**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** రబీ సీజన్ ధాన్య సేకరణను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో రబీ ధాన్య సేకరణ, యూరియా పంపిణీ, మునిసిపల్ ఎన్నికలు, సిబ్బంది హాజరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ సీజన్ దిగుబడి అంచనాలకు అనుగుణంగా ధాన్య కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలన్నారు. గత సీజన్లలో ఎదురైన సమస్యలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఎదురైన సమస్యలుపరిష్కార చర్యలతో కూడిన సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. మిల్లర్లకు ముందస్తుగా అవగాహన కల్పించి, సమస్యలు తలెత్తే అవకాశాలను ముందే నివారించాలని అధికారులకు సూచించారు. ప్రతి ధాన్య కొనుగోలు కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు.యూరియా పంపిణీపై కఠిన పర్యవేక్షణయూరియా పంపిణీ వంద శాతం యాప్ ద్వారా జరుగుతోందని, ఎక్కడా అక్రమాలు



జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా నిల్వలపై అధికారులను అడిగి తెలుసుకుని, కొరత ఏర్పడే పరిస్థితి ఉంటే ముందస్తుగా సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు.మునిసిపల్ ఎన్నికల ఏర్పాట్లుమునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ స్టాఫ్ శిక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధుల మినహాయింపుల విషయంలో ప్రత్యామ్నాయ సిబ్బందిని సంబంధిత అధికారులు సూచించాలని ఆదేశించారు.పునరావాసం, అభివృద్ధి పనులపై దృష్టికేబుల్ బ్రిడ్జి నిర్మాణంతో ఉపాధి కోల్పోయిన షాపుల నిర్వాహకులతో మాట్లాడి, ఒక స్ట్రీట్ వెండర్ జోన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వరదల్లో దెబ్బతిన్న దానవాయిగూడెం బాలికల సాంఘీక సంక్షేమ హాస్టల్ పునరుద్ధరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ప్రతిపాదిత పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఎంఓఎంబీ పరిధిలో మిగిలి ఉన్న పాఠశాలల పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.క్షేత్ర స్థాయి పర్యటనలు తప్పనిసరిజిల్లా అధికారులు క్షేత్ర పర్యటనలు కొనసాగిస్తూ పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించాలని, భోజన నాణ్యతను పరిశీలించాలని, ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు.

అధికారుల క్షేత్ర పర్యటనలపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. సిబ్బంది హాజరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని గైర్హాజరుపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే పరికరంఅనంతరం కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే పరికరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందునాయక్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా టిబీ నియంత్రణ అధికారి డా. సుబ్బారావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పూరిలో జరిగిబోయే బిఎంఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయండి...

**• బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్**





**కరీంనగర్,ఫిబ్రవరి02(పీసీడబ్ల్యూ న్యూస్):** ఒడిస్సా రాష్ట్రం పూరి లో ఈనెల 6 నుండి 8 వరకు జరగబోయే బి ఎం ఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయాలని బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ పిలుపునిచ్చారు.కరీంనగర్ లో బి ఎం ఎస్ ఆర్ ఏ కార్యాలయం లో సోమవారం రోజున బి ఎం.ఎస్ నేతల ముఖ్య సమావేశం జరిగింది.



ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ మహా సభలను విజవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశ నలు మూలల నుండి 2500 మంది ప్రతినిధులు, వివిధ దేశాల నుండి విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.. బిఎంఎస్ ప్రపంచం లో అతి పెద్ద స్వతంత్ర కార్మిక సంఘం కాబట్టి కార్మికుల శ్రేయస్సు కోసం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కార్మికుల సంస్కరణల గురించి పలు చర్చలు జరిపి తీర్మాణాలు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు ఆముదుర్తి రవి, శ్రీనివాస్, రంజిత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా బొప్పరాతి రవితేజ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ మెడికల్ రిప్రెసెంటేటివ్స్ సమస్యల సాధన కోసం కృషి చేస్తానన్నారు. నా ఎన్నిక కు సహకరించిన బి ఎం ఎస్ నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చదువుకో తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ

**పోత్కపల్లి SI ధీకొండ రమేష్**

**పెద్దపల్లి బిసి జేఏసీ దాసరి ఉష**

**ఏంఈఓ రమేష్, కనగర్తి గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్య రాణి**

**శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ పిట్టల శివకుమార్**

**పెద్దపల్లి జిల్లా.ఓదెల: ఫిబ్రవరి 02(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి పోస్టర్ ను ఓదెల మండల పోత్కపల్లి SI దీకొండ రమేష్ పోస్టర్ విడుదల చేసారు.అనంతరం కనగర్తి గ్రామంలోని దాసరి పద్మ హమ్మయ్య జిల్లా ఉన్నత పాఠశాల లో పెద్దపల్లి బిసి జేఏసీ దాసరి ఉష ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,అలాగే ఓదెల మండల ఎంఈఓ రమేష్, కనగర్తి గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్య రాణి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోత్కపల్లి SI దీకొండ రమేష్ మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి



కార్యక్రమం ఎంతో అభినందనీయకరమని అన్నారు. ఓదెల మండలం ఉన్న ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వాళ్ళు చేపట్టిన మిషన్ టెన్త్ క్లాస్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థుల కోసం 5 లక్షల బహుమతి అందిస్తున్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం పెద్దపల్లి బిసి జేఏసీ దాసరి ఉష మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5







లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్ కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమేష్,గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ లు షబ్బీర్, గరిగంటి సుమలత, సేల్స్ ఆఫీసర్ ఫణి సుదర్శన్,బండ రాజు, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు బండ నికిల్ మరియు బండ శ్రీను,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారం మండలంలో ఘోర ప్రమాదం.. ట్రాక్టర్ బోల్తా!

**• 30 మంది కూలీలు పనికి వెళ్తుండగా ఘటన.. ఇద్దరికి చేతులు విరగడం, మరో నలుగురి పరిస్థితి సీరియస్!**







**ములుగు జిల్లా, ఫిబ్రవరి02(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏటూరు నాగారం మండలంములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలో తీవ్ర ప్రమాదం చోటుచేసుకుంది. గుత్త కోయలకు చెందిన సుమారు 30 మంది కూలీలు పనికి వెళ్లుతున్న సమయంలో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనతో ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, రొయ్యూరు దగ్గర శంకరాజుపల్లి వద్ద ఉన్న మూల మలుపు ప్రాంతంలో ఎదురుగా బైక్ రావడంతో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడినట్లు సమాచారం. ట్రాక్టర్ ఒక్కసారిగా రోడ్డు పక్కకు తిరగడంతో అందులో ప్రయాణిస్తున్న కూలీలు కిందపడిపోయి తీవ్ర భయాందోళనకు గురయ్యారు.ఈ ప్రమాదంలో ఇద్దరు కూలీలకు చేతులు విరిగినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి సీరియస్‌గా ఉందని సమాచారం. గాయపడిన వారిలో నలుగురిని మెరుగైన చికిత్స కోసం ములుగు ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి ప్రజలు ట్రాక్టర్ కింద చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు.

# విశ్వవేదికలపై రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు...



**• సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**శంకరపట్నం,ఫిబ్రవరి02(పీసీడబ్ల్యూ న్యూస్):** క్రీడలకు సంబంధించిన ఒలంపిక్ వంటి విశ్వవేదికలపై తెలంగాణ క్రీడాకారులు రాణించేలా వారిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన



ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఒలంపిక్స్ లో భారత ఆటగాళ్లు ఆశించిన స్థాయిలో రాణించలేక పతకాల సాధనలో వెనుకబడిపోతున్నారని, ఈ కారణంగా విశ్వవేదికలపై అవమానకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు. ఈ కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు ఇప్పించేందుకు పూనుకొన్నారని చెప్పారు. ఒలంపిక్స్ లో పతకాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా ఆ దిశగా ముందడుగు వేసిందన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే స్పోర్ట్స్ యూనివర్సిటిని నెలకొల్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్ లో దేశానికి అత్యుత్తమ



క్రీడాకారులను తెలంగాణ రాష్ట్రం నుంచి అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. క్రీడా పాలసీలో భాగంగానే ప్రభుత్వం విద్యార్థి దశ నుంచే క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నదని,అందులో భాగంగానే సీఎం కప్ పోటీలను వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు గురువులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,శంకరపట్నం ఎంపిడీవో కృష్ణ ప్రసాద్, తహశీల్దార్ సురేఖాదేవి, ఎస్ఐ శేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, జంపయ్య,గొట్టె మధు, జనగామ రాజయ్య తోపాటు ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేరుతో ఇసుక దందా...!

**ములుగు జిల్లాలో మాఫియా చెలరేగింపు**

**ఏటూరు నాగారంతాడ్వాయి రూట్‌లో అక్రమ రవాణా జోరు**

**చెక్‌పోస్టులు ఉన్నా పట్టించుకోని అధికారులు!**

**ఇటుకలురింగులుకరెంట్ సరిహద్దు పోలుబిల్లలు**

**తయారీతో పాటు "ట్రాక్టర్ లోడ్"ల దందా..**

**సామాన్యుడికి ఇల్లు కట్టడం కష్టమే!**

**ములుగు జిల్లా, ఫిబ్రవరి02(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏటూరు నాగారం తాడ్వాయి రాజపేట మంగపేట కన్నాయిగూడెం ములుగు జిల్లాలో "ఇందిరమ్మ ఇల్లు" పేరుతో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏటూరు నాగారం మండలం నుంచి తాడ్వాయి వరకు, అలాగే రాజపేట, మంగపేట, కన్నాయిగూడెం పరిధిలో పర్మిషన్ లేకుండానే ఇసుక తవ్వకం, తరలింపు, అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం.ప్రభుత్వ పథకాల పేరుతో ఇసుకను తరలిస్తున్నట్లు చెప్పి, వాస్తవానికి మాత్రం ఇసుక మాఫియా చేతుల్లో భారీ దందా నడుస్తోందని గ్రామస్తులు మండిపడుతున్నారు."నన్నెవరు ఆపుతాలే..!" అంటూ బహిరంగ దర్జాఇసుక తరలిస్తున్న కొందరు వ్యక్తులు "నన్నెవరు ఆపుతాలే" అంటూ బహిరంగంగానే దర్జాగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చట్టాలు, నిబంధనలు అన్నీ పక్కన పెట్టి ట్రాక్టర్ లోడ్‌లుగా ఇసుకను తరలిస్తూ, అధికారుల భయమే లేకుండా దందా నడిపిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నబోయినపల్లిషాపెల్లి వైపు ట్రాక్టర్ లోడ్‌ల రాకపోకలుఈ అక్రమ ఇసుక రవాణా చిన్నబోయినపల్లి, షాపెల్లి ప్రాంతాల వైపు ఎక్కువగా జరుగుతోందని సమాచారం. రోజూ ట్రాక్టర్లలో ఇసుక లోడ్‌లు వచ్చి వెళ్లడం వల్ల, అక్కడి రహదారులపై దుమ్ము, ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.ఇక ఇసుక మాత్రమే కాదుఢ అదే రూట్‌లోఇటుకలు తయారీ & విక్రయంసిమెంట్ రింగులు (రింగులు)కరెంట్ సరిహద్దు పోలుపరాడిగూడ బిల్లలు / స్లాబులులాంటి నిర్మాణ సామగ్రి వ్యాపారం కూడా అక్రమంగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎమ్మార్వో ఆఫీస్ ఎందుకు స్పందించడం లేదు..?ఇంత పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరుగుతున్నా ఎమ్మార్వో కార్యాలయం పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అనుమతులు లేకుండా ఇసుక తరలింపు జరుగుతున్నా చెక్‌పోస్టుల వద్ద సరైన తనిఖీలు లేవు వాహనాల సీజ్ చర్యలు కనిపించడం లేదు అక్రమ నిల్వలపై దాడులు లేవుఅని స్థానికులు ఆరోపిస్తున్నారు."చెక్‌పోస్టులు ఉన్నా, అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు" అంటూ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.సామాన్యుడికి ఇల్లు కట్టుకోవడం కష్టమే!అక్రమ ఇసుక దందా వల్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఒక సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే, ఇసుక ఇటుకలురింగులు స్లాబులు ఇవన్నీ కొనాలంటే ట్రాక్టర్ లోడ్ ధరలు పెరిగిపోయి, మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని చెబుతున్నారు."ఒక లోడ్ ఇసుక రావాలంటేనే కష్టమైపోయిందిఢ వచ్చినా ధరలు భరించలేని స్థాయిలో ఉన్నాయి" అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రకృతి నాశనం రోడ్ల ధ్వంసం ప్రమాదాలు పెరుగుతున్నాయిఈ అక్రమ ఇసుక తవ్వకాల వల్ల వాగులు, వంకలు, లోతులు ఏర్పడి ప్రమాదాలు భూగర్భజలాలు తగ్గే ప్రమాదం గ్రామ రహదారులు పాడైపోవడంట్రాక్టర్/లారీ వేగంతో ప్రమాదాలు పెరగడం దుమ్ము కాలుష్యం వల్ల పిల్లలు, వృద్ధులు ఇబ్బందులులాంటివి రోజురోజుకీ ఎక్కువవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ప్రజల డిమాండ్: అక్రమ ఇసుక మాఫియాపై తక్షణ చర్యలు తీసుకోవాలి!ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.**తక్షణం చేయాల్సిన చర్యలు:** అక్రమ ఇసుక తవ్వక ప్రాంతాలపై స్పెషల్ డ్రైవ్ పర్మిషన్ లేకుండా వెళ్లే ట్రాక్టర్లను సీజ్ చేయాలి అక్రమ నిల్వలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలి చెక్‌పోస్టుల్లో 24 గంటల తనిఖీలు ఏర్పాటు చేయాలి ఎమ్మార్వో కార్యాలయం స్పష్టమైన వివరణ ఇవ్వాలి అక్రమ దందా



కు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలిములుగు జిల్లాలో "ఇందిరమ్మ ఇల్లు" పేరుతో సాగుతున్న అక్రమ ఇసుక దందాకు చెక్ పెట్టాలిమొత్తానికి ములుగు జిల్లా ఏటూరు నాగారం నుంచి తాడ్వాయి వరకు ఇసుక మాఫియా చెలరేగిపోతోందని, ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనసాగితే ప్రభుత్వానికి ఆదాయం నష్టం, ప్రకృతి నాశనం, రోడ్ల ధ్వంసం, సామాన్యులపైఆర్థికభారంమరింతపెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే ఇంటి పన్ను పెంపుకు కాంగ్రెస్ ప్లాన్...

**- 6 గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలి?**
**- రెండేళ్లలో మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యలే.**
**- బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో పడ్డట్లే.**
**- కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పైసలు ఎక్కడి నుండి తెస్తుంది.**
**- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, కబ్జాలతో దోచుకుతిన్నరు.**
**- పొరపాటున బీఆర్ఎస్ గెలిస్తే... కమీషన్ల కోసం కేంద్ర నిధులను దారి మళ్లిస్తుంది.**
**- కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే...**
**- నేను పైసలు తీసుకొస్తే... బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా కొబ్బరికాయ కొట్టి మావేనని చెప్పుకున్నారు.**
**- కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే మరిన్ని నిధులు తెచ్చే బాధ్యత నాది.**
**- కరీంనగర్ కోసం నేను తెచ్చిన నిధుల వివరాలివిగో.**
**- గంగుల మూట ముల్లె సర్దుకుని కరీంనగర్ వదిలి వెళ్లిపో...**
**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...**
**- కరీంనగర్ కిసాన్ నగర్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన బండి సంజయ్...**







**కరీంనగర్,ఫిబ్రవరి02(పీసీడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ ఎన్నికలు అయిపోయిన వెంటనే ఇంటి పన్ను పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా సిద్ధమైందని అన్నారు. 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండేళ్లలో మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అరాచకాలు, కబ్జాలతో ప్రజలను అరిగోస పెట్టిన బీఆర్ఎస్ నేతలకు ఎందుకు ఓటేయాలని నిలదీశారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం నిధులు ఎక్కడి నుండి తెస్తుందని ప్రశ్నించారు. పొరపాటున బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో పడ్డట్లేనని చెప్పారు. పొరపాటున బీఆర్ఎస్ గెలిస్తే... కమీషన్ల కోసం కేంద్ర నిధులను దారి మళ్లిస్తుందని అన్నారు. కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే స్పష్టం చేశారు. తాను కేంద్రం నుండి నిధులు తీసుకొస్తే. బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా కొబ్బరికాయ కొట్టి ఆ నిధులు తామే తెచ్చామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే మరిన్ని నిధులు తెచ్చి కరీంనగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. కరీంనగర్ కు బండి సంజయ్ నయాపైసా తీసుకువచ్చినట్లు రుజువు చేస్తే ... కరీంనగర్ వదిలి వెళ్లిపోతానన్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలను ధీటైన రీతిలో తిప్పికొట్టారు. "ఇదిగో బుక్ లెట్. కరీంనగర్ కోసం నేను తెచ్చిన నిధుల వివరాలన్ని ఇందులో ఉన్నయ్. 5 లక్షల కాపీలను ప్రింట్ చేసి ఇంటింటికీ పంపిస్తున్నా... ఆ బుక్ లో నేను ఎన్ని నిధులు తెచ్చాను? ఏయే అభివృద్ధి పనులు చేశానో అన్నీ ఉన్నాయి. గంగుల కమలాకర్...ఇచ్చిన మాట ప్రకారం...ఇగ మూట ముల్లె సర్దుకుని కరీంనగర్ వదిలి వెళ్లిపో..."అని వ్యాఖ్యానించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు నుండి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 28, 29, 30, 35, 36 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. తొలుత కిసాన్ నగర్ లో, ఆ తరువాత కాపువాడ మారుతీనగర్ చౌరస్తాలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సభలకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. వారిని ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు....కరీంనగర్ లో గల్లీగల్లీ తిరిగిన. 10 ఏళ్ల క్రితం కరీంనగర్ ఎట్లా ఉండేది? ఇప్పుడు ఎట్లా ఉందో చూడండి. కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే స్మార్ట్ సిటీసహా అనేక రూపాల్లో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన. నీళ్ల కోసం రూ.134 కోట్లు తీసుకొచ్చిన. నిన్నగాక మొన్న కేంద్రం నుండి రూ.50 కోట్లు తీసుకొచ్చిన. ఆ డబ్బులన్నీ కార్పొరేషన్ లో ఉన్నయ్. ఎన్నికలైపోంగనే అభివృద్ధివ పనులకు శ్రీకారం చుడతా. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఓట్లేస్తే ఆ పైసలన్నీ దారి మళ్లిస్తరు. కమీషన్లు సంపుకుంటున్నారు. వడ్డించేటోడు మనోడైతే అఖరి బంతిలో ఉన్న అన్నీ వడ్డిస్తరు. అట్లాగే నిధులు ఇచ్చేది, తెచ్చేది బీజేపీయే కాబట్టి.... బీజేపీకి మేయర్ పీఠాన్ని అప్పగిస్తే కార్పొరేటర్లందరితో కలిసి మోదీ వద్దకు వెళతా. మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా.నేను మొదటి నుండి కరీంనగర్ ప్రజల కోసం పోరాడిన. అనేక సార్లు జైలుకు పోయిన. మీ దయవల్ల ఎంపీగా గెలిచినంక పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చిన. మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగిస్తే ఇంకా నిధులిస్తానని ప్రధాని మోదీ చెప్పారు. మోదీ మాటను మీ ముందుంచుతున్నా. ఇగ బీఆర్ఎస్ విషయానికొస్తే... పదేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టారు? అవినీతి, అక్రమాలు, కబ్జాలు చేసి పేదల ఉసురు పోసుకున్నరు. కబ్జాలకు పాల్పడి జైలుకు పోయినోళ్లలో సగం మందికి బీఆర్ఎస్ లో టిక్కెట్లు ఇచ్చారు. వాళ్లకు ఓట్లేసే ఇగ మీ జాగాలతోపాటు పుస్తెల తాడు కూడా గుంజుకుపోతారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అడ్డగోలుగా మాట్లాడుతున్నరు. నేను నయాపైసా తీసుకురాలేదని అబద్దాలాడుతున్నరు. ఇదిగో బుక్ లెట్. నేను కరీంనగర్ కోసం ఎన్ని నిధులు తెచ్చాను, ఏయే అభివృద్ధి పనులు చేశానో వివరాలన్నీ ఈ బుక్ లెట్ రూపొందించిన. 5 లక్షల పుస్తకాలను ప్రింట్ చేసి ఇంటింటికీ పంపుతున్నా. వందల కోట్ల రూపాయల నిధుల వివరాలన్నీ అందులో ఉన్నయ్. గంగుల కమలాకర్ ఇగ నువ్వు మూట ముల్లె సర్దుకుని వెళ్లిపోతావా?..వెళ్లిపో.... మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ కన్పించలే. ప్రజలు ఆయనను ఎన్నడో మర్చిపోయారు. ఆయన మాటలను ఎవరు పట్టించుకుంటారు? కేంద్రంలో, అధికారంలో లేని బీఆర్ఎస్ కు ఓట్లేసి ప్రయోజనం ఏమిటి? బీఆర్ఎస్ కు ఓట్లేస్తే డ్రైనేజీలో వేసినట్లే. పొరపాటున బీఆర్ఎస్ ను గెలిపిస్తే కేంద్రం ఇచ్చిన పైసలను దారి మళ్లించి కమీషన్లు దొబ్బుకుంటారే తప్ప చేసేదేమీ లేదు. ఇగ కాంగ్రెస్ విషయానికొస్తే మున్సిపల్ ఎన్నికలు అయిపోయిన వెంటనే ఇంటి పన్ను పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ సిద్దమైంది. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. 6గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి? మహిళలకు నెలనెలా రూ.2500లు ఇచ్చారా? స్కూటీలు, తులం బంగారం ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? అసలు ఎందుకు ఓటేయాలి? నన్ను కోసినా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే చెబుతున్నడు. ఇగ యాడనుండి తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేస్తారో చెప్పాలి. కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారు?. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను 6 గ్యారంటీలపై నిలదీయండి. నిధులు ఎక్కడి తెచ్చి అభివృద్ధి చేస్తారో చెప్పాలని అడగండి.బీజేపీ అభ్యర్థుల మీద అవినీతి ఆరోపణలు లేవు. కబ్జాల చరిత్ర లేదు. దేశం కోసం, సమాజం కోసం, ధర్మం కోసం, కరీంనగర్ కోసం నిరంతరం కష్టపడుతున్నరు. కాషాయ జెండా పట్టి జై శ్రీరాం అంటూ మీ సమస్యల కోసం కొట్లాడుతున్నరు. లాఠీ దెబ్బలు తిన్నరు. జైలుకు పోయారు. నన్ను ఎంపీగా గెలిపించేందుకు ఇంటింటికీ తిరిగి ఓట్లు వేయించారు. ఇయాళ వాళ్ల కోసం మీ వద్దకు వచ్చిన. వాళ్లను గెలిపించండి.తాగి పాలనను గాలికొదిలేసి ఫాంహౌజ్ లో పడుకున్న కేసీఆర్ నే పోరాటాలు చేసి గల్లాపట్టి బయటకు వచ్చేలా చేసిన. అఫ్టాల్ కాంగ్రెస్ ఎంత? 3 రాష్ట్రాలకే పరిమితమైన పార్టీ. 2028లో తెలంగాణలో కాంగ్రెస్ ను ఓడించి బీజేపీ అధికారంలోకి రాబోతోంది. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వండి. కేంద్రం నుండి ఇంకా నిధులు తీసుకొస్తా. నిజాయితీగా పనిచేస్తానని హామీ ఇస్తున్నా.

# ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్





**రూ.690 కోట్ల రిటైనింగ్ వాల్‌తో ఏదులాపురానికి శాశ్వత రక్షణ మంత్రి పొంగులేటి హామీ**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు స్వరూపకు మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా రూ.690 కోట్లతో నిర్మిస్తున్న



రిటైనింగ్ వాల్‌ను జూన్ నెలలోపు పూర్తి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు."మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు నాకు లేదు. ఏదులాపురాన్ని ముంపు భయాల నుంచి పూర్తిగా విముక్తం చేస్తాను" అని మంత్రి స్పష్టం చేశారు. ఈ రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా నిలుస్తుందని పేర్కొన్నారు.అలాగే రాజీవ్ గృహకల్ప ఇళ్లకు ఆధునిక హంగులు, ప్రతి ఇంటికీ నల్లా నీరు అందించే బాధ్యతను తానే తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు స్వరూప మాట్లాడుతూ, "నన్ను ఆశీర్వదిస్తే రెండో వార్డును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతాను" అని ప్రజలకు హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే హస్తం గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి అని మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన నెంబర్ వెంకట్

**● తేళ్ళూరి కిరణ్‌కు 4000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన నెంబర్ వెంకట్**



**కల్లూరు, ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ నందు 19వ వార్డుకు చెందిన తేళ్ళూరి కిరణ్ సన్నాఫ్ మోహన్ రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రజాసేవకుడు నెంబర్ వెంకట్ ( కొత్తపల్లి వెంకటేశ్వర్లు ) వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నెంబర్ వెంకట్ కిరణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, తనవంతుగా రూ.4,000/- ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవతా హృదయాన్ని చాటుకున్నారు."ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి నేను అండగా ఉంటాను. నా చేతనంత సహాయం చేయడానికి ఎప్పుడూ వెనకాడను"అని భరోసా కల్పించారు.ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలంటే మాటలు కాదు మనసు కావాలి. ఆ మనసు నెంబర్ వెంకట్‌దే అని శాంతినగర్ ప్రజలు అంటున్నారు. అనారోగ్యం, సమస్యలు, కష్టకాలంలో "నేనున్నాను" అంటూ ముందుకు వచ్చే వ్యక్తిగా నెంబర్ వెంకట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది.తనకు ఉన్నదాంట్లో నలుగురికి సహాయపడాలనే సేవాభావం, దయాగుణం కలిగిన వ్యక్తిగా ఆయనను ప్రజలు ఆదరిస్తున్నారు. భవిష్యత్తులో ఒక బలమైన నాయకుడిగా ఎదిగి ప్రజలకు నిజమైన అండగా నిలుస్తాడన్న నమ్మకం శాంతినగర్ వాసుల్లో బలంగా ఉంది. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో ఇప్పటివరకు ఎన్నో మంచి పనులు చేస్తూ, అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్న నెంబర్ వెంకట్‌కి ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆయనకు అండగా ఉంటూ ఆయన రాజకీయ అభివృద్ధికి తోడ్పడుదామని శాంతినగర్ వాసులు కోరుకుంటున్నారు.

# వికసిత్ భారత్ పేరుతో పేదలకు మొండి చేయి

**- ధనికుల ఆస్తుల రెట్టింపు బడ్జెట్**

**- పిసిసి మెంబర్ మహ్మద్ జావేద్**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ అనే పేరుతో పేదలకు మొండి చేయి చూపి ధనికుల ఆస్తులను రెట్టింపు చేసేలా ఉందని పీసీసీ మెంబర్ మహమ్మద్ జావేద్ విమర్శించారు. బడ్జెట్ ప్రధానంగా మౌలిక సదుపాయాలు, రక్షణ, మూలధన వ్యయాలపై దృష్టి సారించడంతోపాటు పన్నుల పెంపులు (సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్స్ టాక్స్ వంటివి) ఉండడంతో దీనివల్ల సామాన్యులకు ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పన్ను భారం పెంచిన మధ్యతరగతి రైతులకు నిరాశే మిగిల్చిందని అన్నారు. రైతు సాయం పీఎం కిసాన్ నిధిని కూడా పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి సరైన ప్రాధాన్యత కల్పించకపోవడం ఘోర అన్యాయమని ఆయన మండిపడ్డారు. సాగునీటి, రహదారి, విద్య, వైద్య రంగాలకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో ఒక్కరూపాయి కూడా కేటాయించకపోవడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, సహకార, ఫెడరలిజం స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపడం స్పష్టంగా కనబడుతుందని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్ర హక్కుల విషయంలో మౌనంగా ఉన్న బీజేపీ ఎంపీలు



బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడకపోవడం, కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని జావీద్ వ్యాఖ్యానించారు.

# గుండెపోటుతో జర్నలిస్టు మృతి

**● సురేష్‌కు నివాళులర్పించిన జర్నలిస్టులు**



**తల్లాడ, ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన మన ప్రగతి రిపోర్టర్ అద్దంకి సురేష్ కు తల్లాడ మండల జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు సురేష్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిపోర్టర్ గా మండలానికి సురేష్ అందించిన సేవలను వారు కొనియాడారు. సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, కార్యదర్శి ఎం జయరాజు, గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్, ఎండి .ముస్తఫా, మునుకూరి అప్పిరెడ్డి, మేడి నాగబాబు, రుద్రాక్ష నరసింహ చారి, అద్దంకి ప్రసాదు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధియే నా లక్ష్యం ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటా...

**● మంత్రి పొంగులేటి సహకారంతో 24వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా ● 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ భాస్కర్**

**ఖమ్మం, ప్రతినిధి , ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** 24వ వార్డు అభివృద్ధియే తన రాజకీయ జీవన లక్ష్యమని, ప్రజల అవసరాలుసమస్యల పరిష్కారమే తన కర్తవ్యమని 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ భాస్కర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వార్డు ప్రజలతో సమావేశమై మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవా దృక్పథంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి చేరవేయడమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి



సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను పటిష్టం చేస్తానని పేర్కొన్నారు.అలాగే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, మహిళలకు భద్రత కల్పించే చర్యలకు, పేదలకు ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా నిరంతరం కృషి చేస్తానని భాస్కర్ తెలిపారు. నాయకుడిగా కాకుండా ప్రజల మధ్య ఉండే సేవకుడిగా పనిచేస్తూ, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారానికి చొరవ చూపుతానని ఆయన స్పష్టం చేశారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనపై, కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచితే 24వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని బానోత్ భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ ఈశ్వరినీ పరామర్శించిన టీజేఎఫ్ బృందం

**● ఆర్థిక సాయం అందించిన ఖమ్మం నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజానికి సేవలందిస్తూ ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని మరోసారి నిరూపితమైంది. ఇటీవల అనారోగ్య కారణాలతో జర్నలిస్ట్ ఈశ్వరి నగరంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూన్నా విషయం తెలుసుకున్న టీజేఎఫ్ బృందం వారిని పరామర్శించారు. వారి కుటుంబానికి టిజెఎఫ్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఖమ్మం నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్ జర్నలిస్ట్ ఈశ్వరికి ఐదువేయిల రూపాయలు ఆర్థిక సహాయం



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి సేవ చేసే వారని, కష్టకాలంలో వారికి అండగా నిలవడం టి యు డబ్ల్యూ జె (టీజేఎఫ్) బాధ్యతగా భావిస్తోందన్నారు .జర్నలిస్ట్ ఈశ్వరి టీజేఎఫ్ నాయకత్వానికి, ముఖ్యంగా యలమందల జగదీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టీజేఎఫ్ చేపడుతున్న ఈ తరహా సహాయక కార్యక్రమాలు జర్నలిస్టుల్లో ధైర్యాన్ని, భరోసాను



పెంచుతున్నాయని పలువురు ప్రశంసించారు.టీ యూ డబ్ల్యూ జే (టీ జే ఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి , జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు,ప్రశాంతి హాస్పిటల్ వైద్యులు బసవయ్య చౌదరి, హాస్పిటల్ ఇన్చార్జి మధు, జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యాలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు సాయి కార్తీక్ , కళ్యాణ్ ,జిల్లా నాయకులు కె.వి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పానకాలరావు, రేపాక యాదగిరి, సహాయ కార్యదర్శి ఉల్లోజు రమేష్, ప్రచార కార్యదర్శిలు నల్లమోతు శ్రీనివాస్ , కూరపాటి నరేష్, శేఖర్ ,పి. సతీష్ కుమార్ ఎస్ పి రావు, పాల్గొన్నారు.

# నేడు డాక్టర్ పులిపాటి నగర్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**- సేవా దృక్పథంతో ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ**


**- ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం విజయవంతం కానున్నది**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరం మమత హాస్పిటల్ సమీపంలోని డాక్టర్ పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోషియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఫిబ్రవరి 3 సాయంత్రం 5:30 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి పండుగ రోజున జరిగిన రంగోలి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం పులిపాటి టవర్స్ మినీ ఏసీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్కు, వాకింగ్ ట్రాక్ ప్రారంభోత్సవంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగంధర్ విశిష్ట అతిథులుగా, ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు కొల్లు నీరజ, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ఆత్మీయ అతిథులుగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా హాజరుకానున్నట్లు తెలిపారు.




# కరీంనగర్: బీఆర్ఎస్ అభ్యర్థిపై ఫిర్యాదు కోర్టును ఆశ్రయించనున్న ఎంఐఎం..



తేది. 02-02-2026.

పత్రికా ప్రకటన

... EPIC No. YOJ6274371 ... 8-5-30/1 ... 1-1-191 ...

మొహమ్మద్ అహ్మద్ మొహిఉద్దీన్
కరీంనగర్.
చరవాణి : 94400 64253.

**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 02(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం 37వ డివిజన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుత అభ్యర్థి, పాత 47వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ షర్ఫుద్దీన్‌పై ఎంఐఎం పార్టీ అభ్యర్థి మొహమ్మద్ అహ్మద్ మొహియుద్దీన్ బాబు జానీ తీవ్ర ఆరోపణలు చేశారు.మహమ్మద్ షర్ఫుద్దీన్‌కు చెందినEPIC నంబర్ YOJ6274371 ద్వారా రెండు వేర్వేరు చిరునామాలైన ఇంటి నెం. 8-5-30/1 మరియు ఇంటి నెం. 1-1-191 వద్ద ఓటు హక్కు నమోదు అయి ఉండటంతో పాటు, రెండు చోట్ల ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆరోపించారు. దీనికి సంబంధించిన ఆధారాలతో కూడిన ఫిర్యాదును జిల్లా ఎన్నికల అధికారికి, కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు తెలిపారు. అయినప్పటికీ, ఇప్పటివరకు మహమ్మద్ షర్ఫుద్దీన్ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోకపోతే గౌరవ న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని పత్రికా ముఖంగా హెచ్చరించారు.ఎన్నికల్లో పారదర్శకత, న్యాయబద్ధత కోసం ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తీవ్రంగా ఖండిస్తున్నాం



**రామన్నపేట ఫిబ్రవరి 02(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పైన వైఎస్ఆర్సిపి నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలనీ తీవ్రంగా ఖండించిన రామన్నపేట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం ఫజల్ పోచబోయిన మల్లేష్ యాదవ్ బత్తుల సత్తయ్య కట్ట మహేందర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



# జైలర్-2లో షారూఖ్ ఖాన్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ క్రేజీ సీక్వెల్ జైలర్ 2. తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు వచ్చాయి. మరోవైపు తాజాగా బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నాడని అప్‌డేట్ కూడా వచ్చింది. కాగా దీనిపై అఫీషియల్ న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. జైలర్ 2 నెక్ట్స్ షెడ్యూల్ ముంబైలో జరుగనుంది. తాజా సమాచారం ప్రకారం వచ్చే వారం షురూ కానున్న ఈ షెడ్యూల్‌లో షారుక్ ఖాన్ జాయిన్ అవ్వబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో షారుక్‌ఖాన్‌పై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి నెల్సన్ దిలీప్ కుమార్ షారుక్ ఖాన్‌ను ఎలాంటి స్పెషల్ రోల్‌లో చూపించబోతున్నాడు.. తలైవా, షారుక్ ఖాన్ కాంబోలో సీన్లుంటాయా..? అన్నది తెలియాల్సి ఉంది. సిల్వర్ స్క్రీన్‌పై ఇద్దరు స్టార్ యాక్టర్లను చూసేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ కూడా ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే. సీక్వెల్‌లో ఎవరెవరుండబోతున్నారన్నదానిపై మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# అతడి ప్రవర్తన చూసి దూరం పెట్టాను

## మాజీ ప్రియుడి గురించి మృణాల్ కామెంట్స్

కొన్ని రోజులుగా ప్రేమ, పెళ్లి అంశాల్లో వరుసగా వార్తల్లో ఉంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. తాజాగా ఆమె తన మాజీ ప్రేమికుడి గురించి చెప్పి మరోసారి నెట్టింట వైరల్‌గా మారారు. అతడితో బంధం ముగిసిపోయినందుకు తానేమీ బాధ పడలేదని తెలిపారు. ఆమె నటించిన తాజా చిత్రం 'దో దీవానే శహర్ మే' ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించారు. నాకు దూకుడు ఎక్కువని నాతో ఉండలేనని బ్రేకప్ చెప్పాడు. నేను యాక్టింగ్ చేయడం కూడా తనకు నచ్చలేదు. విడిపోవడానికి అది కూడా ఓ కారణం. బ్రేకప్ చెప్పినందుకు నేనేం బాధపడలేదు. తన మనస్తత్వం గురించి జాలి పడ్డాను. అలాంటి వాళ్లతో కొనసాగడం కూడా కష్టమే. అందుకే విడిపోయాం. అలాంటివాళ్లతో ఉంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారు. అది నాకు ఇష్టం లేదని మృణాల్ తెలిపారు.కొన్ని నెలలుగా మృణాల్ డేటింగ్ వార్తలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. నటుడు ధనుష్ తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడంటూ ఆ ప్రచారాన్ని మృణాల్ ఖండించారు. తర్వాత టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. వీటిపై స్పందిస్తూ.. 'ఇలాంటి రూమర్స్ వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంటాయి. వాళ్లు వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నేను నవ్వుకుంటాను. ఫ్రీ పీఆర్ స్టంట్స్ ఇవి' అంటూ వాటికి చెక్ పెట్టారు.





# ముసి ముసి నవ్వులతో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిన ఫరియా అబ్దుల్లా!

ఏ హీరోయిన్ అయినా సరే ఒక మంచి పాత్ర దొరికితే ఆ పాత్రకు తగ్గ కంటెంట్ పడింది అంటే.. ఇక తమ టాలెంట్ తో రెచ్చిపోతారు అనడంలో సందేహం లేదు. ఇప్పటికే ఎంతోమంది అలా మంచి మంచి పాత్రలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకొని ఇప్పుడు స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఒకప్పుడు తన గ్లామర్ తో అందాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన చిట్టి అలియాస్ ఫరియా అబ్దుల్లాకు ఇప్పుడు సరైన క్యారెక్టర్ లభించింది అనే వార్తలు వినిపిస్తున్నాయి
జాతి రత్నాలు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈమె తన నటన కంటే కూడా తన హైట్ తోనే అందరి దృష్టిలో పడింది. ముఖ్యంగా ప్రభాస్, మహేష్ బాబు లాంటి హీరోలు అయితేనే ఈమెకు సెట్ అవుతారనే కామెంట్లు కూడా వ్యక్తమయ్యాయి. దీనికి తోడు ఇటీవల విశ్వక్ సేన్ కూడా సిజి ఇంకా డెవలప్ అయితే ఆమెతో సినిమా చేస్తానని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. అలాంటి ఫరియా అబ్దుల్లా తనకంటూ ఒక ఇమేజ్ దక్కించుకోవడానికి ఎంతో ప్రయత్నం చేసింది. అయితే అందుకు తగ్గట్టుగా అవకాశాలైతే రాలేదు. ముఖ్యంగా కొన్ని సినిమాలలో స్పెషల్ సాంగ్స్ కూడా చేసి ఆకట్టుకుంది ఫరియా అబ్దుల్లా. కానీ ఎట్టకేలకు ఆమె కష్టాన్ని దర్శక నిర్మాతలు గమనించినట్టు ఉన్నారు. అందుకే ఆమెకు తిరువీర్ హీరోగా నటిస్తున్న భగవంతుడు సినిమాలో స్పెషల్ రోల్ ఇచ్చి ఆమె నటనను బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పాలి. ఇందులో తొలిసారి పల్లెటూరి అమ్మాయి పాత్రలో నటించడమే కాకుండా తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మెప్పించబోతోంది అంటూ మేకర్స్ స్పష్టం చేశారు. ఎప్పుడు చిట్టిపొట్టి బట్టలతో గ్లామర్ టచ్ ఇస్తూ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న చిట్టి.. ఈ సినిమాలో లంగా ఓణీతోనే కాదు తన నటనతో కూడా మెప్పిస్తానని చెబుతోంది మరి భగవంతుడు సినిమా చిట్టికి ఎలాంటి సక్సెస్ అందిస్తుందో చూడాలి.

# కొత్త తారలతో మ్యాడ్-3 చిత్రీకరణ




టాలీవుడ్‌లో యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌లుగా భారీ విజయాలను అందుకున్న 'మ్యాడ్', 'మ్యాడ్ 2' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్లుగా నిలిచిన విషయం తెలిసిందే. దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన ఈ రెండు చిత్రాలు యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఫన్, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో సాగిన ఈ సిరీస్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. నార్నె నవీన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్ హీరోలుగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీకి కొనసాగింపుగా 'మ్యాడ్ 3' ను తెరపైకి తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించిన నిర్మాతలు, ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో పాటు కొత్త కాస్టింగ్‌ను కూడా పరిచయం చేయాలని భావిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. గత చిత్రాల్లో కనిపించిన హీరోల స్థానంలో ఈసారి కొత్త యువ నటులను తీసుకొస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త కాస్టింగ్‌లో భాగంగా 'లిటిల్ హార్ట్స్' ఫేమ్ జేయ్ కృష్ణ, 'కోర్ట్' ఫేమ్ హర్ష్ రోషన్ పేర్లు వినిపిస్తున్నాయి. యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ ఫ్రెష్ ఫేస్‌లతో ఈ చిత్రాన్ని రూపొందించాలన్న ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సినిమాకు 'మ్యాడ్ జూనియర్స్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఫిల్మ్‌నగర్‌లో ప్రచారం జరుగుతోంది. టైటిల్ ద్వారా కూడా ఈ చిత్రం కొత్త తరం యువత కథగా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. త్వరలోనే ఫస్ట్ లుక్, టీజర్ వంటి అప్డేట్స్ విడుదల చేసే అవకాశముంది. హాస్యం, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ లైఫ్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం రూపొందనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# 'పాంచాలి పంచభర్తృక' సినిమా టీజర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న "పాంచాలి పంచభర్తృక" సినిమా టీజర్‌ను తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ, హాస్యం ఒక మంచి ఔషధం లాంటిదని, అపహాస్యం కాకుండా ఆరోగ్యకరమైన హాస్యంతో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేయడాన్ని అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సినీ పరిశ్రమ అభివృద్ధికి, సినిమా కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. చిత్ర నిర్మాణ బృందానికి మంత్రి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



ఈ చిత్రానికి గంగ సప్తశిఖర రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట దుగ్గిరెడ్డి (యూఎస్ఏ) నిర్మాతగా, శ్రీకాంత్ సెట్టివారి, సాయినాథ్ మన్యం సహ నిర్మాతలుగా... రాయల్ త్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయి రామ్ ఆర్ట్స్ బ్యానర్లపై తెరకెక్కుతోంది.
ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్‌తో పాటు రోల్ రైడా, జెమినీ సురేష్, పృథ్వీరాజ్, శ్రీకాంత్ అయ్యంగార్, సరీహ్ ఫర్, రూపలక్ష్మి, రాజ్ పవన్, రవి రెడ్డి, జబర్దస్త్ నవీన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాబీ కేఎస్‌ఆర్ కథ అందించగా, రాజ్ పవన్ స్క్రీన్‌ప్లే సమకూర్చారు. మహేశ్ నారాయణ, బిషేక్ సంగీతం అందిస్తుండగా, కెవి ప్రసాద్ సినిమాటోగ్రాఫర్‌గా, జానీ బాషా ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

# ఓటిటిలో ట్రెండ్ అవుతున్న శంబాలా



ఆది సాయికుమార్ నటించిన మిస్టిల్ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. గతేడాది చివర్లో విడుదలైన ఈ సినిమా జనవరి 22న ఆహా వేదికగా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీలో రికార్డు సృష్టించింది. 10 రోజుల్లో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి అత్యధికంగా వీక్షించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ప్రేక్షకులకు చిత్రబృందం కృతజ్ఞతలు తెలిపింది. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన అయ్యర్ హీరోయిన్. కథేంటంటే..: 1980వ దశకం నేపథ్యంలో సాగే కథ ఇది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఓ ఊరు శంబాల. అక్కడ ఆకాశం నుంచి ఓ ఉల్క పడుతుంది. అప్పటినుంచి ఊరిలో అనూహ్యమైన సంఘటనలు జరగడం మొదలవుతాయి. ఉన్నట్టుండి ఎవరో ఒకరు విచిత్రంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తారు, ఆత్మహత్యలకు పాల్పడతారు. దాంతో బండ భూతం ఆవహించిందంటూ ఊరి జనం భయంతో వణికిపోతుంటారు. మూఢ నమ్మకాలు రాజ్యమేలుతాయి. ఆ రహస్యాలను ఛేదించేందుకు ప్రభుత్వం విక్రమ్ (ఆది సాయి కుమార్) అనే యువ శాస్త్రవేత్తని ఆ గ్రామానికి పంపిస్తుంది. సైన్స్‌నే నమ్ముకుని విధులు నిర్వర్తించే విక్రమ్ ఆ ఊళ్లో జరుగుతున్న సంఘటనల వెనక రహస్యాల్ని ఛేదించాడా? ఆ ఊరిలో కనిపించిన దేవి (అర్చన అయ్యర్) ఎవరు? విక్రమ్ నమ్ముకున్న సైన్స్‌కీ, ఊరి చరిత్ర వెనకున్న శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఎలా సాగిందన్నది మిగతా కథ.